# కుమారుని యొక్క బాప్తిస్మము

## ఎడ్డీ క్లోయర్

బాప్తిస్మమనేది కఠినంగా క్రొత్త నిబంధన ఆచరణయైయుంది.[1] యోహాను యూదులకు బాప్తిస్మమిచ్చి, మారుమనస్సు పొందడానికిని పాపక్షమాపణ అంగీకరించడానికిని వారిని పిలిచాడు. ఆయన బాప్తిస్మము, ప్రభువైన యేసు యొక్క జన్మ వలెనే అసాధారణమైనది. అది సామాన్యమైనది కాదు.

ఆయనకు ముప్పది సంవత్సరముల ప్రాయం వచ్చినప్పుడు (లూకా 3:23),[2] యోహానుచేత బాప్తిస్మము పొందడానికి[3] ఆయన నజరేతునుండి; (మార్కు 1:9) బేతనియ వరకు (యోహాను 1:28)[4] రమారమి అరవై మైళ్లు ప్రయాణం చేశాడు. యోహాను గురించి విని అతనిచే బాప్తిస్మం పొంద వస్తున్న వేలకొలది మందితో ఆయన చేరాడు. యోహానుచేత యొర్దానులో బాప్తిస్మం పొందడానికి జనులు బారులు తీరియుండవచ్చు! యోహాను పైకి చూచాడు, తన వద్దకు వస్తున్న తరువాత వ్యక్తి యేసే. అతడు ఆశ్చర్యపోయాడు, వెనుకాడాడు, కాని అతడు ఆయనకు బాప్తిస్మమిచ్చాడు. ఆయన బాప్తిస్మము పొందిన దృశ్యం ఆయన దేవత్వాన్ని స్థిరంగా ఉదహరించింది: దేవుడు పరలోకంనుండి పలికాడు, యేసు బాప్తిస్మం పొందాడు, ఆత్మ పావురము రూపంలో ఆయనపైకి దిగివచ్చాడు.

యేసు బాప్తిస్మమును గూర్చిన మూడు వర్ణనలను ఆత్మ యిచ్చాడు, అందులో మత్తయి సమాచారం సంపూర్ణంగా ఉంది:

> ఆ సమయమున యోహానుచేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయనుండి యొర్దాను దగ్గరనున్న అతనియొద్దకు వచ్చెను. అందుకు యోహాను– నేను నీచేత బాప్తిస్మము పొందవలసినవాడనై యుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా? అని ఆయనను నివారింపజూచెను గాని యేసు –ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తనమీదికి వచ్చుట చూచెను. మరియు "ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని" యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను (మత్తయి 3:13–17; మార్కు 1:9–11; లూకా 3:21, 22లతో పోల్చి చూడు).

యేసు బహిరంగ పరిచర్యకు ముందుగా, జరిగిన నాలుగు విశేషమైన సంఘటనలలో యిది మొదటిది. యేసు బాప్తిస్మం పొందినప్పుడు, దాదాపు పద్దెనిమిది సంవత్సరాల నిశ్శబ్దం భంగం చేయబడింది. రెండవది పావురము రూపంలో ఆత్మ ఆయన మీదికి దిగి రావడం (మత్తయి 3:16). యేసు కొలత లేకుండ ఆత్మను పొందిన సమయం

యిదే అన్నట్టు కన్పిస్తుంది (లూకా 3:22; 4:1; 1:15). మూడవది, యేసు తండ్రిచేత గుర్తింపు పొందాడు (మత్తయి 3:17). యేసు తన కుమారుడని, ఆ కుమారునియందు ఆయన ఆనందిస్తున్నాడని తండ్రి తెలిపాడు. నాల్గవది, యేసు అరణ్యంలో అపవాదిచేత శోధింపబడ్డాడు (మత్తయి 4:1–11). "తన స్వభావము దాని బలముతోను, పాప రాహిత్యంతోను ఆయన మనతో పంచుకునేలా మన స్వభావము దాని శోధనతోను బలహీనతతోను పాలుపొంది శోధింపబడుట ఆయనకు తగియున్నది" అని J. W. McGarvey అన్నాడు.[5]

మెస్సీయాకొరకు మార్గం సిద్ధపరచడానికి గాను దేవునిచేత పంపబడినవాడు యోహాను. పాత, క్రొత్త నిబంధనలకు సంబంధం నిలిపేవానిగా, అతనికి రెట్టింపు పనులున్నాయి: (1) జనులను (యూదులను) క్రీస్తు మరియు ఆయన రాజ్యము యొక్క రాక కొరకు సిద్ధపరచడం, (2) మెస్సీయాను గుర్తించడం (యోహాను 1:23, 31–34).

## యోహాను యొక్క బాప్తిస్మం ఏమిటి?

యోహాను బాప్తిస్మము ఎదురు చూచే బాప్తిస్మంగా ఉంది. యేసు రాక కొరకు ఎదురు చూచింది (అపొ. 19:4). క్రీస్తు వచ్చినప్పుడు ఆయనను స్వీకరిస్తామని యోహానుచే బాప్తిస్మం పొందినవారు వాగ్దానం చేసారు. యోహాను శిష్యులను తనకొరకు చేసికొనక, మెస్సీయా కొరకు చేస్తున్నాడు (మత్తయి 3:11).

యోహాను బాప్తిస్మము మారుమనస్సు విషయమైన బాప్తిస్మం (అపొ. 19:4). జనులను మారుమనస్సుకు నడిపించడం ఈ బాప్తిస్మం యొక్క సాధారణమైన ఉద్దేశం. జనుల హృదయాలను నీతివైపుకు మళ్లించుతూ, ప్రభువుకొరకు వారిని యోహాను సిద్ధపరచాడు. ఇది క్రొత్త రకమైన మారుమనస్సు. దీనికి ముందు, మారుమనస్సు అనేది భూసంబంధమైన దీవెనలతో సంకల్పించబడింది; యోహాను ప్రకటనలోని మారుమనస్సు రాబోతున్న మెస్సీయాకు, అతని రాజ్యమును ఉద్దేశించింది.

తరువాత, అది పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మమైయుంది. (మార్కు 1:4). ఈ బాప్తిస్మం – పాపక్షమాపణ కొరకైన నీటి బాప్తిస్మము – క్రొత్త నిబంధనలో ఆజ్ఞాపింపబడిన ఒకే రకమైన బాప్తిస్మమైయుంది. యేసు రక్తము వెనుకకు, ముందుకు చేరగలిగింది.

యోహాను బాప్తిస్మము విధేయత యొక్క బాప్తిస్మమై కూడా ఉంది (లూకా 7:30). యోహాను యొక్క బాప్తిస్మము నిరాకరింపబడినప్పుడు, దేవుని సంకల్పము నిరాకరింప బడింది. అతని బాప్తిస్మము దేవుని నీతియందలి భాగమైయుంది.

## యేసు యోహానుచే ఎందుకు బాప్తిస్మం పొందాడు?

### ప్రతికూలపు భావన

యేసు పొందిన బాప్తిస్మానికి కారణాలను మనం పరిశోధించగా, మొదట ప్రతికూలపు

కారణాలను పరిశీలిద్దాం. యేసు మారుమనస్సు పొందనవసరంలేదు. ఆయన భూనివాస కాలమంతటిలో పాపరహితుడైయున్నాడు. హెబ్రీ. 4:15 యిలా అంటుంది: "మన ప్రధాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడుగాని, సమస్త విషయములలో మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను." ఆయన పరిపూర్ణంగా నీతిమంతుడు, అంతకు మించిన నీతి యిక లేదు.

రెండవది, యేసుకు పాపక్షమాపణ అవసరం లేదు. "పాపక్షమాపణ"యందు పాప దోషము దాగి ఉంది. ఎన్నడు పాపము చేయనందున, తొలిగింపబడవలసిన దోషం క్రీస్తునందు ఏమియు లేదు.

మూడవది, యాజకత్వపు పనిని స్థిరపరచుకునేలా ఆయన ఈ పనిని జరిగించ లేదు. ఆయన భూమిమీద ఉన్నప్పుడు యాజకుడు కాడు. ఆయన విషయములో దేవుడు మినహాయింపును చేసి, పరలోకములో ఆయనను ప్రధాన యాజకునిగా చేశాడు.

నాల్గవది, దేవత్వం తనకు కలుగుతుందని ఆయన ఈ పని చేయలేదు. ఆదినుండి ఆయన దేవుడైయున్నాడు (మత్తయి 1:23). ఆయన బాప్తిస్మము ఆయనను దేవుడుగా చేయలేదు.

**అనుకూలపు భావన**

అనుకూలపు దృష్టితో మనమిప్పుడు యేసు యొక్క బాప్తిస్మాన్ని చూద్దాం. యోహాను చేత తాను ఎందుకు బాప్తిస్మము పొందాడో ప్రభువే సూచించాడు. "నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుటకు" ఆయన బాప్తిస్మం పొందాడు (మత్తయి 3:15). ఆయన బాప్తిస్మము నెరవేర్పైయుంది. యోహానుచేత బాప్తిస్మం పొందడం దేవుని నీతిని నెరవేర్చడమైయుంది. దేవుని ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడవడం "నీతితో" సమానంగా ఎంచబడింది. "నీ ఆజ్ఞలన్నియు" నీతియైయున్నవి (కీర్తన. 119:172), మరియు "వీరిద్దరు **ప్రభువు** యొక్క సకలమైన ఆజ్ఞల చొప్పునను న్యాయవిధుల చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులైయుండిరి" (లూకా 1:6). తరువాత ప్రభువైన యేసు, "యోహాను ఇచ్చిన బాప్తిస్మము ఎక్కడనుండి కలిగినది? పరలోకమునుండి కలిగినదా, మనుష్యులనుండి కలిగినదా?" అని వారినడిగెను (మత్తయి 21:25). యోహానుచేత ఆయన బాప్తిస్మము పొందడం దేవుని చిత్తమైయుంది (యోహాను 6:38). అందునుబట్టి, యోహాను బాప్తిస్మానికి లోబరచుకొనడంలో, ఆయన దేవుని చిత్తానికి లోబరచుకొన్నవాడయ్యాడు.

తన బాప్తిస్మం విషయంలో ప్రభువు యిచ్చిన కారణం సువార్త రచనల్లో ప్రత్యేకమైనది ఒక్కటే కనబడుతున్నందున, ఆ బాప్తిస్మంలో పలు విశేషమైన సంగతులు గుప్తమైయున్నాయి. మొదటిగా, ఆమోదం అందులో గుప్తమైయుంది. దేవుని ప్రవక్తయైన యోహానుయొక్క సందేశాన్ని, బాప్తిస్మాన్ని ఆయన పొందిన బాప్తిస్మం పావనం చేసింది. యోహానుచే యేసు పొందిన బాప్తిస్మం యొక్క మూలాన్ని గూర్చి కొంత సూచించింది. అది దేవునివలన కలిగింది. యోహాను బాప్తిస్మంయొక్క ఉద్దేశాన్ని అది కొంతవరకు తెలిపింది. యేసు

యొక్క బహిరంగ సువార్త పరిచర్యకు ముందు కాలంలో అతని బాప్తిస్మము దేవుని సంకల్పంలో ఒక భాగమైయుంది.

రెండవదిగా, యేసు పొందిన బాప్తిస్మము ఆరంభించడాన్ని గుప్తం చేస్తుంది. ఆయన బాప్తిస్మం పొందినప్పుడు, యేసు మెస్సీయాగా గుర్తించబడ్డాడు. ఆయన బాప్తిస్మం పొందినతోడనే పరిశుద్ధాత్మ పావురమువలె ఆయన మీదికి దిగివచ్చాడు. ఈ సమయం నుండి యికముందుకు, ఆయనను మెస్సీయాగా యోహాను వేరు చేస్తాడు (యోహాను 1:32–34; 1:35, 36). ఆయన బాప్తిస్మం పొందినప్పుడు, ఆయన తన తండ్రిచేత ఒప్పుకోబడ్డాడు. నజరేతులోని ఆయన నెమ్మదియైన జీవితం వెనుక విడిచి పెట్టబడుతుంది. ఆయన బాప్తిస్మమునుండి, శోధింపబడడానికి అరణ్యంలోనికి కొనిపోబడ్డాడు, ఆ శోధనలనుండి, ఆయన తన బహిరంగ పరిచర్యకు వెళ్లాడు.

## యేసు పొందిన బాప్తిస్మంనుండి మనం ఏ పాఠాలను నేర్చుకుంటాం?

యోహానుచేత బాప్తిస్మం పొందమని యేసు పొందిన బాప్తిస్మము మనకు బోధించదు. “యేసు పొందినట్లే నేనును బాప్తిస్మం పొందగోరతాను” అని అనేకులన్నారు. “యేసు వలెనే” మనం బాప్తిస్మం పొందడం అసాధ్యం. యోహాను బాప్తిస్మం ఒక ప్రత్యేకమైన జనానికి ఒక ప్రత్యేకమైన కాలంలో చేయబడింది. ఆ తరువాత అతని బాప్తిస్మానికి చట్టబద్ధమైన చెల్లుబడిలేదు (అపో. 19:1–5). యేసు పాపరహితుడు, కేవలం నీతియావత్తు నెరవేర్చడానికే బాప్తిస్మం పొందాడు. యేసు ధర్మశాస్త్రానికి లోబడ్డాడు ఆయన అందుకు బద్ధుడై జీవించాడు. దేవునికి విధేయుడుగా ఉండేందుకు, ఆయన ధర్మశాస్త్రానికి కట్టుబడాలి. ఏదియెలాగున్నా, నేడు మనం ధర్మశాస్త్రానికి లోబడడం దేవుని చిత్తం కాదు. యోహాను యొక్క బాప్తిస్మాన్ని మనం పొందలేం, కాని ప్రభువు జరిగించిన కారణాలను బట్టి దేవునికి మనం విధేయులం కాగలం. “యేసు తన కొరకైన దేవుని చిత్తానికి లోబడినట్టు నా కొరకు నేడు దేవుని చిత్తం ఏమైయుంది?” అని మనం అడగాలి.

విధేయతను గూర్చిన పాఠాన్ని ఆయన బాప్తిస్మం మనకు బోధిస్తుంది.[6] ఆయన యోహానుచేత బాప్తిస్మం పొందడం తండ్రి చిత్తమైయుంది. యోహాను బాప్తిస్మానికి యేసు సంతోషంగా లోబరచుకొన్నాడు ఎందుకంటె అది తన తండ్రి చిత్తమైయుంది. దేవుని చిత్తానికి తన్ను తాను అప్పగించుకోని ఎవడును యేసు యొక్క మాదిరిని అనుసరిస్తున్నానని చెప్పుకోలేడు. ఘనత్వముగల ఉత్తరువునకు మనలను మనమే లోబరచుకొననియెడల, మనం దేవునికి విధేయులైనవారము కాదు (మత్తయి 28:19, 20).

యేసు యొక్క బాప్తిస్మము మనకు విధేయతను నేర్పుతుంది. పాప సహితుడు పాప రహితునికి బాప్తిస్మమిచ్చాడు. అల్పుడు, అధికునికి బాప్తిస్మమిచ్చాడు (మత్తయి 3:13–17). దీనమనస్సు అంటే, “మనకంటే పెద్ద దానియందు మనలను మనమే కోల్పోవడం” అని అర్థం. తన సొంత స్వరూపముకంటెను తన తండ్రి చిత్తమును గూర్చి యేసు ఎక్కువ పట్టింపు గలవాడైయున్నాడు. యేసు విధేయతను నేర్చుకొన్నాడు (హెబ్రీ. 5:8, 9).

దీనికితోడు, విధేయత తండ్రిని ఆనందింపజేస్తుందని ఆయన పొందిన బాప్తిస్మం మనకు బోధిస్తుంది. ఆయన బాప్తిస్మం తరువాత, యేసు తన అద్వితీయ కుమారుడని దేవుడు బహిరంగంగా తెలియజేశాడు. ఆయనయందు ఆనందిస్తున్నానని మాత్రమేగాక, ఆయనయందు బహుగా ఆనందిస్తున్నట్టు తండ్రి ప్రకటించాడు. మనము మన తండ్రిని ఎలా ఆనందింపజేయగలము? విధేయతద్వారా ఆయనను మనం ఆనందింప జేయగల మనేదే విదితమైన జవాబు. దేవుడు యేసుక్రీస్తును గూర్చి సాక్ష్యమిస్తూ పరలోకంనుండి ముమ్మారు పలికినట్టు పరిశుద్ధ లేఖనాలు తెలుపుతున్నాయి: బాప్తిస్మమప్పుడు, రూపాంతరపు సందర్భంలో (మత్తయి 17:5), మరియు యోహాను 12:28-30లో.

## యేసు యొక్క అడుగు జాడలలో నడవడం అంటే అర్థమేమి?

తండ్రి యొక్క చిత్తాన్ని జరిగించడానికి యేసు అవతరించాడు. యేసు కొరకైన తండ్రియొక్క చిత్తం అంటే - బాప్తిస్మము, శోధన, సిలువయైయుంది. మనపట్ల దేవుని చిత్తమేమైయుంది? ఒక విషయంలో ఘనత్వముగల ఉత్తరువు యొక్క బాప్తిస్మము (మార్కు 16:15). దేవుని చిత్తాన్ని జరిగించడానికి యేసు మనలను ఆహ్వానించాడు. మరియు ఎలా జరిగించాలో మనకు చూపించాడు. యేసు యొక్క అడుగుజాడలను అనుసరించడ మంటే, దేవుని చిత్తం జరిగించడమే. యోహాను బాప్తిస్మాన్ని గూర్చి యేసు అంత తీవ్రంగా ఉన్నప్పుడు, దానికంటె గొప్పదైన బాప్తిస్మం, ఘనత్వముగల ఉత్తరువు యొక్క బాప్తిస్మం విషయములో మనం ఎంత తీవ్రతగలవారమై యుండాలి?[7]

---

సూచనలు

[1]మత మార్పిడి బాప్తిస్మం యూదులను యూదా మతంలోనికి కాదు, కాని పాపముల క్షమాపణతో దానికేమియు సంబంధం లేదు. యోహాను బాప్తిస్మము యూదులకు వర్తించింది, క్రొత్త విశ్వాసంలోనికి అది వారిని నడిపించ లేదు. మత మార్పిడి పొందేవాడైతే సాక్షుల సమక్షంలో తన్ను తానే నీట ముంచుకునేవాడు; యోహాను బాప్తిస్మమైతే ఆ కార్యం జరిగించవలసివచ్చింది. మత మార్పిడి బాప్తిస్మమనేది పాత నిబంధనకు తెలియదు. యోహాను కాలంలో అది ఆచరణలో ఉన్న విషయం అయ్యుండవచ్చు కాని అది నిశ్చయం కాదు. ఫిలోగాని, జోసీఫస్ గాని ఈ ఆచరణను గూర్చి మౌనంగా ఉన్నారు. మనకున్న అతి ముందటి రుజువు షెమయు మరియు హెల్లెస్ స్కూల్స్ మధ్య ఉన్న వివాదమే, అది క్రీ.శ. 70 ప్రాంతంలో యెరూషలేము నాశనమైన కాలం (పస్కా 8:8). ఆ కాలంలో అది నిలిచియున్న ఆచరణయేగాని దాని ఆరంభము తెలియని తనంతో "చుట్టబడింది" (Jack P. Lewis, *The Gospel According to Matthew, Part 1*, Living Word Commentary, ed. Everett Ferguson [Austin, Tex.: Sweet Publishing Co., 1976], 62). [2]దీనిని బట్టి ఒకడు బాప్తిస్మం పొందడానికిగాను ముప్పై ఏండ్లవరకు వేచియుండాలని నిర్ణయం తప్పకుండా చేయకూడదు. పన్నెండేండ్ల ప్రాయంలోనే యేసు దేవుని చిత్తాన్ని గూర్చిన వివేచన కలిగియున్నాడు (లూకా 2:41-49). యోహాను తన పనిని ముందుగానే ప్రారంభించియున్నట్టయితే, యేసు ముందుగానే బాప్తిస్మం పొందియుండేవాడే. [3]RSVలో బేతని అనియు, మరియు KJVలో బెతబారా అని ఉంది. [4]క్రొత్త నిబంధనలో ఏడు బాప్తిస్మాలు ప్రస్తావించబడ్డాయి: (1) మోషేనుబట్టి బాప్తిస్మం (1 కొరింథీ. 10:2); (2) శ్రమల బాప్తిస్మము

(మార్కు 10:38, 39); (3) మృతుల కొరకైన బాప్తిస్మం (1 కొరింథీ. 15:29); (4) పరిశుద్ధాత్మ బాప్తిస్మము (మత్తయి 3:11); (5) అగ్ని బాప్తిస్మము (మత్తయి 3:11); (6) యోహాను బాప్తిస్మం (అపో. 19:3); మరియు (7) ఘనత్వముగల ఉత్తరువుయొక్క బాప్తిస్మము (మార్కు 16:15, 16; మత్తయి 28:19, 20). [5]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel* (Cincinnati, Ohio: The Standard Publishing Foundation, n.d.), 88. [6]ప్రభువు పొందిన బాప్తిస్మానికిని మనం పొందే బాప్తిస్మానికి మధ్య సమాంతరాలను చూడవచ్చు: (1) ఆయన ఆత్మను పొందాడు మనం కూడా పొందుతాం. (అపో. 2:38); (2) బాప్తిస్మ సమయాన ఆయన ప్రార్థించాడు మనం ప్రార్థిస్తాం (అపో. 22:16); (3) బాప్తిస్మము వెంట ఆయన దేవుని కుమారుడుగా ప్రకటింపబడ్డాడు, మనం వాస్తవంగా బాప్తిస్మమప్పుడు దేవుని కుమారులముగా స్వీకరింపబడతాం (గలతీ. 3:26, 27). [7]దాని కాల పరిమాణంలో యోహాను బాప్తిస్మంకంటె గ్రేట్ కమీషన్ బాప్తిస్మం గొప్పది. యోహానుది కొద్దికాలమే ఉంది; గ్రేట్ కమీషన్ బాప్తిస్మము క్రైస్తవ యుగమంతటికి. యోహాను బాప్తిస్మము యోహానుచేతనే యివ్వబడింది; గ్రేట్ కమీషన్ యొక్క బాప్తిస్మము – తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున యివ్వబడింది (మత్తయి 28:19, 20). ఏడు ఒకట్లలో గ్రేట్ కమీషన్ యొక్క బాప్తిస్మము ప్రస్తావించబడింది (ఎఫెసీ. 4:4–6), యోహాను బాప్తిస్మం (చేయబడ) లేదు.